నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 14 మార్చి 2025 | పేజీలు 8

# ప్రాజెక్టుల పై సమగ్ర నివేదిక ఇవ్వండి

- నీటి విడుదలలో అక్రమాలకు పాల్పడకుండా పర్యవేక్షించాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా


సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టు వివరాలతో ప్రతిపాదించిన ప్రాజెక్టులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుంకేసుల జలాశయం,గాజులదిన్నె ప్రాజెక్టు,పందికోన, కృష్ణగిరి, పులికనుమరిజర్వాయర్లు, హంద్రీనీవా విస్తరణ పనులు,68ట్యాంకులు నింపడం,గుండ్రేవుల రిజర్వాయర్ గురించి అధికారులతో చర్చించారు. పందికోన రిజర్వాయర్ ద్వారా మిగతా 2లో

## మౌలిక వసతుల కల్పనే
# తమ ప్రధాన లక్ష్యం

- స్థాయి సంఘ సమావేశంలో మేయర్ బివై.రామయ్య


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ బివై రామయ్య

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలో మౌలిక వసతుల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని నగరపాలక మేయర్ బివై రామయ్య అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించి 10 తీర్మాణాలను,సాధారణ నిధుల నుండి రూ. 2.06కోట్ల నిధుల వినియోగానికి పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా మేయర్ బివై రామయ్య మాట్లాడుతూ ప్రజా విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేస్తూ ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయిస్తున్నామన్నారు. సభ్యులు లేవనెత్తిన పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో కమీషనర్ యస్ రవీంద్రబాబు, సభ్యులు యూనూస్,క్రాంతి కుమార్,జుబేర్, విక్రమసింహారెడ్డి, మిగతా 2లో

- డోన్ కేంద్రీయ విద్యాలయ స్థలం కబ్జాకు యత్నం
- వైసీపీ కుట్రను భగ్నం చేసిన నంద్యాల కలెక్టర్
- కబ్జా స్థలాన్ని ఖాళీ చేయించాలని ఆదేశాలు



# గుడి పేరుతో బడి స్థలానికి ఎసరు..!

**సూర్య,మేజర్ న్యూస్ ప్రతినిధి :** గుడి పేరు చెప్పి పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారి కుట్రను నంద్యాల కలెక్టర్ రాజకుమారి భగ్నం చేసి వైసిపి నేతల కబ్జా ప్రయత్నాలను అడ్డుకున్నారు. దేశంలోనే ఎంతో ప్రఖ్యాతిగాంచిన విద్యాలయ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో కొంత భాగాన్ని కబ్జా చేసి తర్వాతి కాలంలో సొమ్ము చేసుకోవాలని కొందరు వైసిపి నేతలు తమ బినామీల ద్వారా చేసిన ప్రయత్నాలకు కలెక్టర్ గండి కొట్టి వారి ఆశలపై నీరు చల్లారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లాలో శాసనసభా నియోజకవర్గ కేంద్రమైన డోన్ పట్టణ సమీపంలో కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంస్థను నిర్మించడానికి అంగీకరించింది. ఇందుకు గాను డోన్ పట్టణ శివార్లలోని సర్వే నంబరు 394లో సుమారు తొమ్మిది ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2024 జరిగిన ఎన్నికలకు కొద్ది రోజుల ముందు నిర్ణయం తీసుకుంది. ఈ స్థలంలో కేంద్రీయ విద్యాలయం నిర్మించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం కోరింది. ఈ స్థలంలో కేంద్రీయ విద్యాలయం రావడం ఖాయమని తెలియడంతో అక్కడ వైసిపి నేతలు ఆ స్థలంపై కన్నేశారు. మిగతా 2లో


కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన స్థలంలో గుడిని నిర్మిస్తున్న దృశ్యం

## కోర్టు ఆదేశాల మేరకు
# న్యాయం చేయండి

- లేనిచో ఆత్మహత్యే శరణ్యం
- ఆవేదన వ్యక్తం చేసిన బాధితురాలు


మాట్లాడుతున్న బాధితురాలు సునీత

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కోర్టు ఆదేశాల మేరకు తనకు న్యాయం చేయాలని లేనిచో తనకు ఆత్మహత్యే శరణ్యమని హత్యాచార కేసు బాధితురాలు కె.సునీత ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక కోర్టు ప్రాంగణంలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తనది నంద్యాల జిల్లా జిల్లెల గ్రామమని 2019లో జరిగిన హత్యాచార ఘటనతో తన జీవితం చిన్నాభిన్నమైందని వాపోయారు. మిగతా 2లో

## ఎగువ అహోబిలంలో
# అంగరంగ వైభవంగా రథోత్సవం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- శ్రీ రంగారావు గోష్టి సభ్యుల సహకారంతో 1000 లీటర్ల మజ్జిగ విచారణ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో శ్రీ జ్వాల నరసింహస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల రథోత్సవం వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తులైన శ్రీ జ్వాల నరసింహస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మిగతా 6లో



## అసెంబ్లీ సాక్షిగా..
# ఆదోని రచ్చ..!!

- పార్థన్న వ్యూహం వెనుక మతలబు ఏమిటీ..?
- మాటల తూటాలా మర్మమేమిటీ..?
- స్పీకర్ రఘు రాముడి మాటల అర్థం ఏమిటీ..?


ఆదోని ప్రజలు బాధపడతారన్న సభాధ్యక్షులు రఘురాం కృష్ణ..


అసెంబ్లీలో మాట్లాడుతున్న డాక్టర్ పార్థసారథి..

రాష్ట్ర ప్రజల పరిపాలనకు దేవాలయం లాంటి అసెంబ్లీలో ఆదోని పై జరుగుతున్న రచ్చ మాటలు అందరినీ ఆశ్చర్య పరుస్తున్నాయి. ఆదోని నియోజక ఓవర్గాన్ని అభివృద్ధి పరచాల్సిన శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి వాల్మీకి మాటల తూటాలు ఆదోని ప్రజల గుండెల్లో గుచ్చుకుంటున్నాయి. సమస్యల పై సమరం చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన ఎమ్మెల్యే మసి పూసి మారేడు కాయనిచేసి చూపిస్తున్నారేమోఅనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాక్షాత్తు శాసనసభ అధిపతి నోట నుంచి మన ఎమ్మెల్యే మాటకు ఎదురుతూట తగలడం చూస్తే నిజమేనేమో అనిపిస్తున్నాయి. ఓ వైపు ఆయన అనుచరులు ఎమ్మెల్యే పేరు చెప్పి అక్రమాలు చేస్తుంటే వాటిని అరికట్టాల్సింది పోయి మన ఎమ్మెల్యే ఆదోని ప్రగతిపేరుతో నేల విడిచి సాము చేస్తున్నారనే గుసగుసలు నియోజకవర్గంలో వినిపిస్తున్నాయి.

**CHANGE OF NAME**

I,SHAIK SABIHA W/o SHAIK SHABBIR, R/o H.No:25-395-15C, Saleem Nagar, Sanjeeva Nagar , Nandyal Town and Mandal, Nandyal Dist, A.P. 518501, have by state that I have changed my Surname SHEK (OLD SURNAME) to SHAIK (NEW SURNAME) and also known my name as SHAIK SABIHA for all purposes. for all future purposes.

**CHANGE OF NAME**

I,SHAIK SHABBIR S/o SHEK MADAR SA, R/o H.No:25-395-15C, Saleem Nagar, Nandyal Town and Mandal, Nandyal Dist, A.P. 518501, have by state that I have changed my Sur name SHEK (OLD SURNAME) to SHAIK (NEW SURNAME) and also known my name as SHAIK SHABBIR for all purposes.for all future purposes.

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**RURAL WATER SUPPLY & SANITATION DEPARTMENT**
**TENDER NOTICE**

**Tender Notice No : JTO/02/2024-25 Dated : 13-03-2025**

Tenders are inviting in RWS&S Sub Division, Dhone of Nandyal District for the work "Construction of Community soak pit for LWM in Mallempalli Village of Dhone Mandal Nandyal District." with an Estimate Cost of Rs : 6.00 Lakhs, The Bid Documents are avaialable from 15-03-2025 to 19-03-2025 during office hours. Further details can be had from the undersigned and Contact No is 9100122410

**Sd P.Ramesh Kumar Reddy**
Deputy Executive Engineer,
RWS&S Sub

# కోర్టు ఆదేశాల మేరకు న్యాయం చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**

ఆనాటి ఘటనపై కర్నూలు దిశ వన్‌స్టాఫ్ సెంటర్‌లో కేసు రిజిస్ట్రర్ అయ్యిందన్నారు. వారి ద్వారానే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సహాయం అందించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మహిళా ప్రాంగణంలో తనతో పాటు తన కుమార్తెకు కూడా ఆశ్రయం కల్పించారని పేర్కొన్నారు. కేసులో భాగంగా 2022డిసెంబరు 13న జరిగిన విచారణ సందర్భంగా తనకు జరిగిన అన్యాయానికి పరిహారంగా లక్కా రవికుమార్ ఆస్తిలో భాగం ఇప్పించే విధంగా కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని కానీ ఇంతవరకు తనకు తనకుమార్తెకు ఎటువంటి న్యాయం జరుగలేదన్నారు. తన కుమార్తె జనన ధృవీకరణానికి కావాల్సిన పత్రాలను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ద్వారా ఇవ్వడంలో వన్‌స్టాఫ్ అధికారి మేరీ స్వర్ణలత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కన్నీరు మున్నీరైంది. వన్‌స్టాఫ్ అధికారి మేరీ స్వర్ణలతను కలిసేందుకు ఈ నెల 5న కార్యాలయానికి వెళితే లోపలికి వెళ్లకుండ తాళం వేసి సెక్యూరిటీ సిబ్బందికి సూచనలిచ్చి తనను ఇబ్బందులకు గురిచేశారన్నారు. తను కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని కావున ఉన్నతాధికారులు పూర్తి విచారణ జరిపించి తన కుమార్తె భవిష్యత్తు కోసం జనన ధృవీకరణ పత్రం కోర్టు ఆదేశాల ప్రకారం లక్కా రవికుమార్ ఆస్థిలో భాగం కల్పించి న్యాయం చేయాలని లేనిపక్షంలో తనకు, తన కుమార్తెకు ఆత్మహత్యే శరణ్యమని ఆమె తెలిపారు.

# గుడి పేరుతో బడి స్థలానికి ఎసరు..!

**(మొదటి పేజీ తరువాయి)**

వెంటనే అక్కడ ఒక గుడిని నిర్మించాలని తలపెట్టి సుమారు 30 సెంట్ల స్థలం చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి నెమ్మదిగా ఒక గుడి కట్టే ప్రయత్నం చేశారు. కొద్ది పాటి స్థలంలో గుడిని కట్టి కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన కేటాయించగా మిగిలిన సుమారు ఒక ఎకరా భూమిని తమ పరం చేసుకోవాలని ఎత్తు వేసినట్లు తెలిసింది. వైసిపి నేతలు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు గత ప్రభుత్వ హయాంలో మౌనం దాల్చగా ప్రభుత్వం మారిన తరువాత కొత్తగా వచ్చిన అధికారులు కూడా కేవలం ఒకటి, రెండు హెచ్చరికలతో సరి పెట్టారు. అయినా కబ్జాదారులు అక్కడ గుడి నిర్మాణం పేరుతో నిర్మాణ పనులను మాత్రం ఆపలేదు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు నేరుగా జిల్లా కలెక్టర్ రాజకుమారికి ఫిర్యాదు చేసిన బడికి కేటాయించిన స్థలాన్ని రక్షించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. దాంతో ఆమె వెంటనే డోన్ రెవెన్యూ అధికారులను సదరు ఫిర్యాదుపై విచారించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో చేసేదేమీ లేక అక్కడ నిర్మిస్తున్న గుడికి ఎలాంటి అనుమతులు లేవని భూమి కేటాయించలేదని నివేదిక సమర్పించి ఒక బోర్డును ఏర్పాటు చేశారు.

**కలెక్టరు ఆదేశాలను పట్టించుకోని అధికారులు:** కేంద్రీయ విద్యాలయ భూమి విషయంలో డోన్ మండల రెవెన్యూ అధికారుల నుంచి నివేదికను పరిశీలించిన కలెక్టర్ అక్కడ నిర్మాణాలన్నింటిని తొలగించి కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణాలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఈ నెల 2వ తేదీ ఈ ఆఫీస్ ద్వారా ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలను చూసిన రెవెన్యూ అధికారులు వెంటనే రంగంలోకి దిగి ఆక్కడ నిర్మాణాలను తొలగించాల్సి ఉండగా ఆ పని చేయకపోవడంతో కలెక్టర్‌కు మరో మారు స్థానికులు ఫిర్యాదు చేసి ఆదేశాలు అమలు కాలేని తెలిపారు. దాంతో ఆమె డోన్ అధికారులపై మండిపడుతూ రెండు రోజుల లోపు వాటిని తొలగించకపోతే తాను స్వయంగా వచ్చి తొలగిస్తానని ఆదేశించారు. ఆమె ఇచ్చిన రెండు రోజుల గడువు కూడా పూర్తయినా ఇంకా నిర్మాణాల జోలికి పోకపోవడంతో ఎపుడేం జరుగుతుందోనని స్థానికులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# విజిబుల్ పోలీస్ ద్వారా ప్రజలకు భద్రత

**:-జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** విజబుల్ పోలీస్ పెంచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని ఎస్‌పి విక్రాంత్ పాటిల్ తెలిపారు. గత నెలరోజుల నుండి డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింక్‌పై జిల్లాలో కొనసాగుతున్న పోలీస్ చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాతో గట్టి నిఘా ఉంచామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 1022కేసులు నమోదు చేశామని ఒక్కొక్కరికి రూ. 3వేలు జరిమాన విధించామని ఓపెన్ డ్రింకింగ్‌లో 1976కేసులు నమోదు చేసి ఒక్కక్కరిపై రూ. 1000లు జరిమాన విధించామన్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే 100 లేదా 112కు డయల్ చేయాలని ఆయన సూచించారు.



# ప్రాజెక్టులపై సమగ్ర నివేదిక ఇవ్వండి

**(మొదటి పేజీ తరువాయి)**



పాల్గొన్న అధికారులు

మరింత ఆయకట్టుకు నీరు అందించేందుకు వీలుగా రిజర్వాయర్‌కు సంబంధించిన మిగిలి ఉన్న పనులను పూర్తి చేసేందుకు రూ. 210కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. హంద్రీనీవా విస్తరణ పనులను ఈ ఏడాది జూన్ 10లోపు పూర్తి చేయాలన్నారు. అలాగే 68ట్యాంకులకు నీరు నింపడంలో భాగంగా ఇప్పటికే 33చెరువులకు నీరు నింపడం జరిగిందని మిగిలిన వాటికి త్వరితగతిన నింపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా చెరువులలో పూర్తిస్థాయిలో నీరు నింపారా అన్న అంశంపై ఆరా తీశారు. 23ట్యాంకులకు పూర్తిస్థాయిలో, 10ట్యాంకులకు పాక్షికంగా నీరు నింపడం జరిగిందని ఇరిగేషన్ అధికారులు వివరించారు. జిల్లాలో గుండ్రేవుల, ఆర్‌డిఎస్, వేదావతి ప్రాజెక్టుల వివరాలను సమగ్రంగా జియో గ్రాఫిక్ ఇన్‌ఫర్‌మేషన్ సిస్టంలో అందచేయాలని వీటిని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ప్రజెంటేషన్ ఇస్తామని వివరించారు. తుంగభద్ర దిగువ కాలువ చివరి ఆయకట్టు రైతులకు డబ్బులు ఇస్తేనే నీరు ఇస్తామని ప్రతికల్లో వచ్చిన వార్తలపై అధికారులను వివరణ అడిగారు. నీటి విడుదలలో అక్రమాలు జరుగకుండ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,జలవనరుల శాఖ ఎస్‌ఈ ద్వారకానాథ్‌రెడ్డి,హంద్రీనీవా ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డిఈలు శైలేష్,రామకృష్ణ,విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా..ఆదోని రచ్చ..!!

**ఆదోని మేజర్ న్యూస్ :** ఆదోని ఎమ్మెల్యే పార్ధన్న రూటే సపరేటు. ప్రత్యర్థి గుండెల్లో మాటల తూటాలు పేల్చడంలో దిట్ట. తన అనుచర వర్గంలో ఎన్ని లుకలుకలు ఉన్నా.. వారు కళ్ళేదుటే అనేక అక్రమాలు చేస్తున్నా.. తన మాటలతో ప్రత్యర్థులపై నిందలు మోపి ఆరోపణలు వేసి ఆదోని ప్రజలను అటువైపు ఆలోచన చేయకుండా పక్కదారి పట్టించడంలో ఆయనకు ఆయనే సాటి. ఆదోని పట్టణంలో స్వయాన ఆయన మిత్రుడే కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాన్ని ఆధార కార్డు మార్పు చేసి కబ్జా చేయడమే కాకుండా దొంగతనంగా రిజిస్టర్ కూడా చేయించుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఆ స్కామ్ లో నియోజకవర్గ ప్రజలందరూ ఆశ్చర్యపోయే లా తనదైన శైలిలో రిజిస్టర్ ను క్యాన్సిల్ చేయించి ప్రాణమిత్రుడిని కేసు నుంచి కాపాడుకున్నారు. ప్రజల అవసరార్థం వ్యాపారుల డబ్బులతో నిర్మాణంలో ఉన్నటువంటి రైతు బజార్ కాంప్లెక్స్ అర్థాంతరంగా ఆగిపోవడానికి కారణమెవరో ప్రజలందరికీ తెలిసినా ఆ నిందను ప్రత్యర్థులపై నెట్టేశారు. ప్రజలకు, వ్యాపారులకు మొండి గోడలు మిగిల్చారు. నియోజకవర్గంలో రోజుకోచోట అనుచరులు డీలర్ షిప్ లో, మధ్యాహ్న భోజన పథకంలో ప్రతి పనిలోనూ అడగడుగునా అడ్డుపడుతున్నా వారించకుండా వాటిని ప్రత్యర్థులపైనే నెట్టేస్తున్నారు. ఇక ఆదోని అభివృద్ధి పేరుతో తన పదు నైన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఆదోనిలో భయానక వాతావరణం ఉందని అసెంబ్లీ సాక్షిగా చెప్తున్నారు. తోటి ఎమ్మెల్యేలు, మంత్రులు ఆశ్చర్యపోతున్నారు. సాక్షాత్తు అసెంబ్లీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఎమ్మెల్యే మాటల కు అడ్డు తగిలి ఆదోనిలో అంతటి భయానక వాతావరణం లేదని కనిపిస్తోంది. ఒకవేళ అలాంటి పరిస్థితి ఉంటే ప్రభుత్వం జోక్యం చేసుకుంటుంది అని చెప్పడం ఆదోని ప్రజలను ఒక్కింత విస్మ యానికి గురిచేసింది. అసెంబ్లీలో జరిగిన ఆదోని రచ్చ లో ప్రజలకు ఏ మేలు జరుగుతుందో వేచి చూడాలి మరి.

# ఛలో పిఠాపురానికి తరలి వెళ్లిన జనసైనికులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** జనసేనపార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మంత్రాలయం నియోజక జకవర్గం లోని పెద్దకడుబూరు. కౌతాళం కోస్గి. మంత్రాలయం నుంచి జనసేనపార్టీ మండల అధ్యక్షులు. కార్యకర్తలు కలసి ప్రత్యేక వాహనం గురువారం పిఠాపురానికి బయలు దేరినట్లు పెద్దకడుబూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు జిలకరగణేష్ విలేకరులకు తెలిపారు. ఇందులో బయలుదేరిన వారిలో రామాంజనేయులు. గణేష్. అకాష్. మహమ్మద్. మహదేవ్ అబ్దుల్.ఖాదర్ ఏసేబు. రామ్ ప్రసాద్. చంద్ర. రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

# మౌలిక వసతుల కల్పనే తమ ప్రధాన లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**

మేనేజర్ యన్ చిన్నరాముడు,ఆరోగ్య అధికారి డాక్టర్ కె విశ్వేశ్వర్‌రెడ్డి,యస్‌ఈ రాజశేఖర్,సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ ఆర్‌ఓ ఇశ్రాయోలు,టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్,ఎగ్జామినర్ సుబ్రమణ్యం,ఎంఈలు శేషసాయి,సత్యనారాయణ, సీ3 జిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మాణాలు :**

1. 91మంది క్లాప్ ఆటో డ్రైవర్లకు మూడు నెలల బకాయిలు రూ. 32.76లక్షలను చెల్లించేందుకు పచ్చజెండా ఊపారు.
2. రాష్ట్ర రోడ్డు,భవణాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి లేఖ,ప్రజల కోరిక మేరకు దామోదరం సంజీవయ్య (చెక్‌పోస్టు) నుండి గుంటూరు వెళ్లు రహదారి విస్తరణ వెడల్పును 120అడుగుల నుండి 100అడుగులకు మార్పు చేయుటకు బాధితులకు టిడిఆర్ బాండ్ల జారీ,ఆర్‌అండ్‌బి శాఖ నుండి నష్ట పరిహారం అందించుటకు అనుమతులు ఇచ్చారు.
3. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు పెద్దపాడు,ఏ నాగలాపురం గ్రామాలకు 128ర్వే నెంబర్ నందు 1.08సెంట్ల భూమిని స్మశానికి కేటాయిస్తూ ఆమోదించారు.
4. కాలపరిమితి ముగిసిన కొండారెడ్డి బురుజు సమీపంలోని పూల మార్కెట్‌ను టెండర్ ద్వారా ఇప్పటివరకు వ్యాపారం నిర్వహించుకుంటున్న అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు మరో మూడేళ్లు లీజుకు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
5. బుధవారపేట నందు హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పన రూ. 50లక్షలు కేటాయించారు.
6. 41వ వార్డు సిద్దార్థ హోమ్స్ వద్ద రూ. 15లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి టెండర్ పిలుచుటకు ఆమోదం తెలిపారు.
7. రాజ్‌విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి బాపూజీ నగర్ వరకు హంద్రీ ఒడ్డున రహదారి నిర్మాణానికి రూ. 50లక్షలు కేటాయించారు.
8. పార్కుల నిర్వహణకు సంబంధించి కాలపరిమితి ముగిసిన కాంట్రాక్టర్ ద్వారా పని చేస్తున్న 5మంది సిబ్బందిని మరో నాలుగు నెలల పాటు,మరో 11మందిని మూడు నెలల పాటు కాలపరిమితి పొడిగింపునకు అవసరమైన రూ. 8.70లక్షలు కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
9. చెక్‌పోస్ట్ నుండి ఎఫ్‌సిఐ కాలనీ,లేపాక్షి కాలనీల మీదుగా దిన్నెదేవరపాడు రహదారికి అనుసంధానమయ్యే బిటి రహదారి విస్తరణ పనులను చేపట్టుటకు రూ. 50లక్షలు కేటాయించారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులే మానవాళి ఆరోగ్యానికి రక్ష

## – జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులే మానవాళి ఆరోగ్యానికి రక్ష అని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య అన్నారు. గురువారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయం,అనుబంధ శాఖలతో ఖరీఫ్ కార్యచరణ ప్రణాళిక 2025–26 రైతు సాధికార సంస్థ–ప్రకృతి వ్యవసాయపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత వ్యవసాయం ఖరీదైన క్రిమిసంహార మందులు మరియు ఎరువులతో జరుగుతున్నదని దీనివల్ల ఆ విష ప్రభావం ఉత్పత్తి అయ్యే పండ్లు, కూరగాయలు మరియు ఆహార దినుసులలోకి ప్రవేశిస్తుందన్నారు. ఈ ఆహారాన్ని మనం తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం చెడిపోతుందన్నారు. దీనిని నివారించడానికి మనం ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రకృతి వ్యవసాయం చేసే చర్యలు వివరించి ప్రోత్సహించాలని కోరారు. జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి మాట్లాడుతూ 2016లో రైతు సాధికారత సంస్థను ప్రారంభించారన్నారు. విషరహితమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. డిఆర్‌డిఎ పిడి రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గణనీయంగా ప్రకృతి వ్యవసాయదారుల సంఖ్యను పెంచుకోవడం చాలా అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో ఏపిఎంఐపి పిడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు,డిడి ఫిషరీస్ శ్యామల, ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి,అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మయ్య, డిఎల్ఎంపి,అగ్రికల్చర్ ఆఫీసర్లు,డిఆర్‌డిఏ ఏపిడిలు తదితరులు పాల్గొన్నారు.

---

### అవినీతి,అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారిపై

# సిఐడి విచారణ వేగవంతం చేయాలి




నిరసన చేస్తున్న విద్యార్థి సంఘాలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీలో అవినీతి,అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారిపై సిఐడి విచారణను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వర్సిటీ ముఖద్వారం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప,భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వినర్ యస్ విజయభాస్కర్,అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ కన్వినర్ మధుక్రిష్ణలు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా వర్సిటీ నందు ఉన్నత పదవులు పొంది ధనార్జనే ధ్యేయంగా పరిపాలన కొనసాగించి కొన్ని కీలక ఆర్థిక పరమైన అంశాలకు సంబంధించి ఓచర్స్, ఫర్నిచర్ మిస్సింగ్, కీలక ఫైళ్ల దొంగతనాలు ఇతర అంశాలకు సంబంధించి విజిలెన్స్, సిఐడి కేసులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం విద్యా శాఖ మంత్రి పెండింగ్ కేసులపై విచారణ చేపట్టి వర్సిటీలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని కోరారు. పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేసి యూనివర్సిటీలో పాలనను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్,అంజి, లోకునాయక్,శివ పాల్గొన్నారు.

---

### ట్రాఫిక్ నిబంధనలపై

# అవగాహన ర్యాలీ



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్త ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం పట్టణంలోని టెక్కె నుంచి గాంధీచౌక్ వరకు ట్రాఫిక్ పోలీసులు, పార్నపల్లె ప్రభాత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీకు చెందిన 120 మంది విద్యార్థులు సంయుక్తంగా ప్లకార్డులు చేపట్టుకొని ప్రజలకు అవగాహనకై ర్యాలీ నిర్వహించారు. మోటార్ వెహికల్ చట్టం ఉల్లంఘన, జరిమానాలపై ప్రజలకు వివరించారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడంపై నినాదాలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఉపయోగించడం జరిమానాల కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజలు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహణ కలిగి ఉండాలని సీఐ మల్లికార్జున గుప్త సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు తెలియజేయడమే లక్ష్యంగా ఈ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ప్రభాత్ విద్యాసంస్థల అధినేత భారత సారధిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

# కిడ్నీ సమస్య బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి



**ఆదోని, మేజర్ న్యూస్ :** కిడ్నీసమస్య బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని రోటరీ క్లబ్ సెక్రటరీ, డాక్టర్లు సైఫుల్లా, రాజాలు సూచించారు. గురువారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆపోలో డయాలసిస్ క్లినిక్ వారి సహాకారంతో ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సైఫుల్లా మాట్లాడుతూ, దేవుడిచ్చిన ప్రతి అవయం మన శరీరంలో చాలా ముఖ్యమైనవని, ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారంతోపాటు వ్యాయామాలు కూడ అవసరమన్నారు. రోడ్లపై తిను బండరాలు, గోబి, పానిపూరి, బర్గర్లు, కూల్ డ్రింకులు, ఆల్కహాల్ సేవించడంతో అనారోగ్యాల గురి కిడ్ని దెబ్బతినే అవకాశం ఉందని, ముఖ్యంగా ఆర్ఎంపి డాక్టర్లు ఇచ్చే స్టెరాయిడ్స్, అధిక మోతాదు టాబ్లెట్ల వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. షూగర్, బీపీ ఉన్నవాళ్లు కూడా కిడ్నీకి సంబంధించిన వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య వంతులు కూడ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. ఈ వైద్య శిభిరంలో 100మంది వైద్యపరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు సునీల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బసవరాజు, ప్రశాంత్ గాంధీ, రాజేష్ జైన్, సనత్ అయ్య, పద్మనాభయ్య శెట్టి, హుసేన్ బాష, విట్టా రాజేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

---

### పిఠాపురంకు బయల్దేరిన

# జనసేన నాయకులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పిఠాపురంలో నిర్వహించే జయకేతన కార్యక్రమానికి ఆలూరు జనసేన ఇంచార్జీ తెర్నేకల్లు వెంకప్ప ఆధ్వర్యంలో గురువారం ఆస్పరి జనసేన నాయకులు రెండు బస్సుల్లో బయల్దేరారు. ఈ సందర్భంగా ఆస్పరి జనసేన మండల అధ్యక్షుడు అరవింద్ కుమార్ మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించారన్నారు. ఆయన ఆశయం కోసం ప్రతి కార్యకర్త కష్టపడతామన్నారు. ఆలూరు నియోజకవర్గం 6 మండలాల అధ్యక్షులు అరవింద్, ఆశోక్, చిరంజీవి, ఛత్రపతి వీరేష్, ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు చంద్రమోహన్, శ్రీనివాసులు, విశ్వనాథ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




---

# ఆలూరు సి.ఐ గా రవి శంకర్ రెడ్డి బాధ్యతలు



**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్‌గా రవి శంకర్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ వెంకటా చలపతి బదిలీపై రాయచోటి కి బదిలీ కాగా అన్నమయ్య జిల్లాలో దిశ లో పనిచేస్తున్న సి.ఐ రవిశంకర్ రెడ్డి ని ఆలూరు సి.ఐ గా బదిలీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకుంటామని చట్ట వ్యతిరేక కార్యక్రమాలైన మట్కా,పేకాట వాటిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. అలాగే సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓటిపి లు చెప్పాలని అడిగితే చెప్పవద్దని అన్నారు.ఏదయినా సమస్య ఉంటే నేరుగా కలవాలని ప్రజలను కోరారు.

# వృద్ధురాలు మద్దికెర సత్యమ్మ మృతి

### నివాళులు అర్పించిన మాజీ మంత్రి డీకే.సమరసింహారెడ్డి..



**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ మద్దికెర రంగారెడ్డి కోడలు సత్యమ్మ (93 )గురువారం అనారోగ్య కారణాలతో తమ నివాసంలో మృతి చెందారు.మృతురాలికి కొడుకు, కూతురు సంతానం. సత్యమ్మ మామ మద్దికెర రంగారెడ్డి మొలగవల్లి గ్రామానికి స్వాతంత్ర్యానికి ముందు తర్వాత మొదటి సర్పంచ్ గా 1951 లోపని చేశారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ తో పాటు ప్రధాన రహదారులను నిర్మించారని పెద్దలు తెలిపారు. గద్వాల జిల్లా నాగిరెడ్డి పల్లెలో 1932 లో జన్మించిన సత్యమ్మ డి.కె సమరసింహ రెడ్డి కి అత్త వరుస అవుతుంది.నాడు బ్రిటీష్ కాలంలో గద్వాల సంస్థాన రాణి లక్ష్మీదేవమ్మ తో కలిసి కర్నూలు పాఠశాలలో చదువుకుందని నాటి చివరి వైస్రాయ్ లార్డ్ లూయిస్ మౌంట్ బాటన్ చేత అవార్డు అందుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. సత్యమ్మ మృత దేహానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి డి.కె .సమరసింహ రెడ్డి తోపాటు వారి బంధువర్గం నివాళులు అర్పించారు. వారి మృతికి గ్రామస్థులు సర్పంచ్ మోహన్ రాజ్, రాంనాథ్ యాదవ్, రంగస్వామి, ఈ రప్పు, చంద్ర,చిన్న ఈరన్న,శ్రీ రాములు, అంజినయ్య, గోపాల్, బాబన్న స్వామి,శీనప్ప,వీరచంద్రులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎపీ మోడల్ స్కూల్ నందు ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**అవుకుమేజర్,న్యూస్:** అవుకు మోడల్ స్కూల్ 2025–2026 విద్యా సంవత్సరానికి ఎంపిసి, బైపిసి, సి.ఈ.సి గ్రూపుల్లో ఇంటర్మిడియట్ ప్రవేశాల కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను నమోదు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమియా తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలని అనుకునే వారు 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అయి ఉండాలని తెలిపారు. దరఖాస్తు రుసుము ఓ.సి, బి.సి విద్యార్థులకు 200 అని ఎస్సీ మరియు ఎస్టీ విద్యార్థులకు 150 రూపాయలు చెల్లించాలని వారు తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ట్రేడ్ లైసెన్స్ తీసుకుని ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలి




**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలో వాణిజ్య దుకాణదారులు నగరపాలక సంస్థ నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకుని ప్రభుత్వ ప్రయోజనాలను సగర్వంగా పొందాలని నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు సూచించారు. గురువారం ఆయన సిబ్బందితో కలిసి పాత బస్టాండ్‌లో మొండి బకాయిదారులపై కొరడా ఝుళిపించారు. వినూత్నంగా ట్రేడ్ లైసెన్సును పునరుద్ధరణ చేసుకుని దుకాణదారులకు పువ్వులు ఇచ్చి నగరపాలక చట్టాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలంగా మొండి బకాయిలు ఉన్న దుకాణాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. సహకరించని దుకాణాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పన్నులతోనే ప్రగతి సాధ్యమవుతుందని వ్యాపారులు ప్రతి ఏడాది తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సును బాధ్యతగా పునరుద్ధరణ చేసుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండ వ్యాపారం నడపడం చట్ట విరుద్ధమన్నారు. కావున వ్యాపారులు తక్షణమే తమ మొండి బకాయిలను చెల్లించి ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీదారులు లోకేష్,జిలాని,కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదువుకొని 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికతో చదువుకుని 100శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్‌పాల్ ఆకాంక్షించారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మాలోవత్ అనిత,హన్న సైమన్‌లు విద్యార్థులతో అన్నారు. గురువారం మండలంలోని నన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా విద్యా శాఖ అధికారి 10వ తరగతి పరీక్షలకు పంపిన పెన్నులు,ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కొరకు డిఈఓ మన పాఠశాలను ఎంచుకొని పెన్నులు, ప్యాడ్‌లను అందించడం సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షల్లో ఉన్న భయం వదిలేసి ప్రణాళికతో చదువుకోవాలన్నారు. భారత్ స్కౌట్స్ ఉపాధ్యాయులు మద్దిలేటి, ఉపాధ్యాయులు గౌరీ నందన్‌రెడ్డి, పెద్దస్వామి,లలిత కుమారి,సుధారాణి,లక్ష్మి నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందిద్దాం : అటవీ శాఖ అధికారి శ్యామల


మొక్కలు నాటుతున్న జిల్లా అటవీ శాఖ అధికారి శ్యామల

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందిద్దామని జిల్లా అటవీ శాఖ అధికారి శ్యామల అన్నారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా మేక్ ది డిఫరెంట్ అనే స్వచ్ఛంధ సంస్థతో కలిసి కర్నూలు రింగ్ రోడ్డు సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అటవి శాఖ అధికారి శ్యామల హాజరయ్యారు. మొక్కలు నాటిన అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఆరు శాతం మాత్రమే హరితవరణం ఉందని కనీసం 33శాతం హరితవరణం కాపాడటం మన బాధ్యత అని భవిష్యత్తు భావితరాలకు మంచి గాలిని,పర్యావరణాన్ని అందించాలని తెలిపారు. అలాగే కట్టమంచి రామలింగారెడ్డి,శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొని మొక్కల వలన కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈపిఎల్ సంస్థ ఉద్యోగులు,పెట్రోలింగ్ సిబ్బంది అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న వారికే భూమిని ఇవ్వండి



తమ భూమిని ఇప్పించాలని కోరుతున్న బాధిత కుటుంబం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని మునిమడుగు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 108-3లో ఉన్న 4.3ఎకరాల భూమిని గత 15 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని మునిముడుగు గ్రామానికి చెందిన మహబూబ్‌భాష వాపోయాడు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా భూమిని సాగుచేసుకొని జీవిస్తున్నామని, అయితే అండగళ్‌లో మాత్రం పిక్కిలి రామాంజినేయులునాయుడు, మహేశ్వరమ్మల పేరు ఉందని, రామాంజినేయులు చనిపోవడంతో, వారి కుటుంబ సభ్యులు మమ్ములను ఖాళీ చేయాలని బెదిరింపులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సాగులో ఎవ్వరు ఉంటే వారికి భూమి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని తహశిల్దార్ భారతికి ఫిర్యాదు చేశారు.

# బీసి, ఎస్సి, ఎస్టీ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** నిర్మాణ దశలో ఉన్నటువంటి పిఎంఎవై(అర్బన్, గ్రామీణ) 1.0 సంబందించిన గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం ప్రకటించిందని, అసంపూర్తి దశలో ఉన్నటువంటి గృహాలను పూర్తి చేయడానికి బీసి, ఎస్సిలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు ప్రభుత్వం అందిస్తుందని, కావున బీసి, ఎస్సి, ఎస్టీ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గృహాలు పూర్తి చేసుకోవాలని ఎంపిడిఓ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలో వివిధ దశల్లో నిలిచిపోయిన గృహ నిర్మాణ లబ్ధిదారులకు నిర్మా ణాలు పూర్తి చేయడానికి ప్రభు త్వం అదన పు ఆర్థిక సహాయం అందిస్తు న్నదని ఎంపీడీవో ఉమామహే శ్వరరావు, హౌసింగ్ ఏఈ నరసింహ గురువారం తెలిపారు. జీవో నంబరు 9 ద్వారా ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు ప్రస్తుతం అందిస్తున్న రూ.1.80 లక్షలకు తోడుగా అధనంగా రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, టీవీ, టీజీ లబ్ధిదారులకు రూ.లక్ష అధనంగా ఇస్తారని అన్నారు. ఈ సహాయాన్ని నాలుగు విడతలుగా లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందని అన్నారు. కావున మండలంలో అన్ని గ్రామాలలో నిలిచిపోయిన గృహ నిర్మాణ లబ్ధిదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# మన అవయవాలలో ముఖ్యమైనది కిడ్నీ

ః- కిడ్నీకి సంబంధించిన డైట్ ప్రతి ఒక్కరూ అనుసరించాలి

ః- సూపరింటెండెంట్,కెఎంసి ప్రిన్సిపల్



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మన అవయవాలలో చాలా ముఖ్యమైనది కిడ్నీ అని కావున ప్రతిఒక్కరు కిడ్నీకి సంబంధించిన డైట్ అనుసరించాలని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ప్రభుత్వ వైద్యశాలలో ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా కిడ్నీల ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిజిహెచ్ మరియు కెఎంసి,నెఫ్రాలజీ విబాగం ఆద్వర్యంలో సిఎంఈ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డా.కె. శశికిరణ్ ఎండి,డిఎం, సీనియర్ నెఫ్రాలజిస్ట్,ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ యశోద హాస్పిటల్ హైదరాబాద్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అధిక సోడియం కలిగిన ఆహారాలు, కార్బొనేటేడ్ పానీయాలు, ప్రాసెస్ చేసిన మాంసం మొదలైనవి మూత్రపిండాల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయన్నారు. మంచి ఆహారం,వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు.

మంచి ఆరోగ్యానికై ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించాలి ః కెఎంసి ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ మంచి ఆరోగ్యానికి ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించాలని కెఎంసి ప్రిన్సిపల్ డా చిట్టి నరసమ్మ అన్నారు. శరీరంలో ఎటువంటి చెడు పదార్థాలైనా బహిర్గతం చేయడానికి కిడ్నీ ఉపయోగపడుతుందన్నారు. కిడ్నీ సమస్యను ఎదుర్కోవడంలో ప్రజలందరిని బాగస్వామ్యం చేసి అవగాహన పెంపొందించడానికి ఇదో మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీరాములు, డా. సీతారామయ్య, నెఫ్రాలజీ విభాగపు వైద్యులు,డా.జిక్కి డా. ఆనంత్,డా. వెంకటపక్కి రెడ్డి,శ్రీధర్ శర్మ, వైద్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

**- 8వ జాబ్‌మేళాను ప్రారంభించిన ఎన్ఎండీ ఫిరోజ్**



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని నంద్యాలలో 8వ జాబ్‌మేళను నిర్వహించడం జరుగుతుందని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ అన్నారు. బొమ్మలసత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన జాబ్ మేళాకు ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఫిరోజ్ మాట్లాడుతూ ఈజాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మేళలో 5 కంపెనీలు పాల్గొంటున్నాయని, దాదాపు 230కిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని అన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, ప్రతి నెల జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుందని అన్నారు. ఐదేళ్ళల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అన్నారు. అందుకు అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించే బాద్యత తీసుకుంటామని అన్నారు. అలాగే గతంలో 7 సార్లు నిర్వహించిన జాబ్ మేళాలో 27 కంపెనీలు పాల్గొని 1286 ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, అందులో 542 మంది ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, అన్సర్ అహమ్మద్, సుబ్బన్న, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శశికళ, 36వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి మారుతీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# తాండా నుండి టి.బి డ్యామ్ వరకు ప్రస్థానం..

- చదువుకోవడానికి రోజు 10కి.మీ నడక..
- అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగ బాధ్యతలు మొదలు..
- ప్రస్తుతం ఎల్ఎల్‌సిఈ.ఈ గా కొనసాగుతున్న వైనం..
- పట్టుదలకు మారుపేరుగా నిలిచిన నారాయణ నాయక్ సోదరులు..


ఎల్ఎల్‌సి ఈ.ఈ నారాయణ నాయక్,


**ఆలూరు,మేజర్ న్యూస్ః** ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండలం నెరణికి తాండా గ్రామానికి చెందిన నారాయణ నాయక్ తుంగభద్ర బోర్డులో ఎల్ఎల్‌సి ఈ.ఈ గా భాద్యతలు చేపట్టడంతో ఆలూరు ప్రజలు ఆనందం వెల్లబుచ్చారు. ఆలూరు లాంటి వెనుకబడిన ప్రాంతంలోని గిరిజన ప్రాంతమైన నెరణికి తాండ గ్రామంలో ఉమ్లా నాయక్,పార్వతీభాయి దంపతులుకు జన్మించిన నలుగురు సంతానంలో ఒకరు వ్యవసాయ పనులు చూసుకోగా ముగ్గురు వివిధ వృత్తుల్లో ఉద్యోగ భాద్యతలు చేపట్టారు. అందులో ఒకరు ఐటిబిపిలో వైద్యుడిగా సేవలందిస్తుండగా మరొకరు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎస్.సిగా రెండవ కుమారుడు నారాయణ నాయక్ మూడు రాష్ట్రాల జీవనది అయిన తుంగభద్ర బోర్డు ప్రాజెక్టులో భాగమైన ఎల్ఎల్‌సి ఈఈగా భాద్యతలు నిర్వహిస్తున్నారు. కర్నాటక సరిహద్దు లో ఉన్న ఆలూరులో ప్రాంతంలో పుట్టిన నారాయణ నాయక్ గుక్కెడు మంచినీరు దొరకని గ్రామం నుండి రోజు10కి.మీ నడచి ఆలూరు పాఠశాలకు వచ్చి చదువుకొని వెళ్ళేవారు. ఐదవ తరగతి నుండి 10 వరకు ఆలూరు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంటర్ కూడా ప్రభుత్వ జూనియర్ కాలేజిలో విద్యనభ్యశించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులో సిబిఐటి కాలేజిలో బిటెక్ పూర్తి చేశారు.అనంతరం ఆదోనిలో ప్రభుత్వ ఉద్యోగి ఏఇఇగా 1993లో భాద్యతలు చేపట్టి 2002లో డిఈ వరకు ఆదోనిలో కొనిసాగారు. తర్వాత హంద్రీనీవా గుంతకల్లు డివిజన్ ప్రాజెక్టు ఈ.ఈ గా 2007 లో పదోన్నతి పొందారు.2009 నుండి2012 వరకు హెచ్ఎల్‌సిఈ.ఈ గా భాద్యతలు చేపట్టిన నారాయణ నాయక్ 2025లో ఎల్ఎల్‌సి ఈ.ఈ గా భాద్యతలు చేపట్టి కర్నాటక,ఆంధ్ర రాష్ట్రాలలో కర్నూలు,బళ్లారి జిల్లాలో రైతులకు సాగునీరు,దాదాపు 200 గ్రామాలకు పైగా తాగునీరందిస్తున్న అధికారిగా ప్రజలకు సేవలందిస్తున్నారు.రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతంమైన ఆలూరులో విద్యుత్ సౌకర్యం లేని గిరిజన ప్రాంతంలోని తాండ గ్రామం నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ పట్టుదలకు మారుపేరుగా నారాయణ నాయక్ నిలిచారనుటలో అతిశయోక్తి లేదు.ఎటువంటి రోడ్డు సౌకర్యం లేని గ్రామంలో వీరిని ఆదర్శంగా తీసుకొని చాలామంది యువకులు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారని వీరు వేసిన బాట గ్రామంలో యువకులకు పూలబాటగా తయారు అయ్యిందని గ్రామస్థులు తెలిపారు.

# గడ్డి వామి దగ్ధం

**రైతుకు సుమారు రూ.50 వేల నష్టం**



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండలంలోని తరిగోపుల గ్రామంలో గొల్ల రామకృష్ణ అనే రైతుకు సంబంధించిన గడ్డి వామికి నిప్పంటుకొని దగ్ధమైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు గ్రామానికి చెందిన గొల్ల రామకృష్ణ అనే రైతుకి చెందిన గడ్డివామికి గురువారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో గడ్డి వామి కాలిబూడిదై దగ్ధమైంది. పశువుల కోసం తెచ్చుకొన్న గడ్డి వామి కాలిపోవడంతో రైతుల తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈ గడ్డి వామి దగ్ధం కావడంతో గొల్ల రామకృష్ణ అనే రైతుకు సుమారు రూ.50 వేల నష్టం వాటిల్లినట్లు స్థానికులు తెలిపారు. ప్రభుత్వం రైతన్నను ఆదుకోవాలని స్థానికులు కోరారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన తరిగోపుల గ్రామానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు.



మహానంది క్షేత్రంలో అమ్మవారికి సారె సమర్పిస్తున్న మహిళలు

అంకురార్పణలను ఉత్సవంగా తీసుకొని వస్తున్న దృశ్యం

# మహానంది క్షేత్రంలో.. 16 రోజుల పండుగ

మహానంది పుణ్య క్షేత్రంలో 16 రోజుల పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం ఆలయ వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, శాంతారామ్‌భట్, హనుమంతరాయశర్మల వేదమంత్రాలతో పర్వదిన వేడుకలను నిర్వహించారు. ముందుగా శివరాత్రి పర్వదినం రోజున నిర్వహించిన అంకురార్పణలకు ఉద్వాసన పలికారు. అనంతరం రుద్రగుండం పుష్కరిణిలో అంకురార్పణలను గంగమ్మ ఒడిలో చేర్చారు. ఉత్సవంగా రథశాలకు చేరుకొని రథం వద్ద ఆలయ పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసప్రసాద్, ఏఈ శ్రీనివాసులులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథాన్ని రథశాలలోకి చేర్చారు. వేదపండితులు రవిశంకర అవధాని మాట్లాడుతూ మహాశివరాత్రి రోజు ఏర్పాటు చేసిన అంకురార్పణలలో నవధాన్య మొక్కలు ఏపుగా పెరగడం శుభసూచికమని అన్నారు. వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండేందుకు నిదర్శనమని అన్నారు.

సారె సమర్పణ : మహానంది పుణ్య క్షేత్రంలో వెలసిన శ్రీకామేశ్వరి అమ్మవారికి మహిళలు సారె సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మహానందికి చెందిన ఆర్యవైశ్య మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సారెను తీసుకొని వచ్చారు. క్షేత్రం వద్ద అధికారులు స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి భక్తితో చీరె, సారె సమర్పించారు.

మహానంది, మేజర్‌న్యూస్ :

## జెమ్ కేర్ లో ఘనంగా ప్రపంచ
# కిడ్నీ దినోత్సవం వేడుకలు

- ప్రత్యేక కిడ్నీ స్క్రీనింగ్ ప్యాకేజీ ప్రారంభం
- డాక్టర్ చంద్రశేఖర్,ఎండి సిఇఒ




**కర్నూలు రూరల్ మేజర్ న్యూస్ :** కర్నూలు జెమ్ కేర్ లో ప్రపంచ కిడ్నీ దినోత్సవం పురస్కరించుకొని సిఇఒ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డయాలసిస్ చికిత్స తీసుకుని బాగైనా వారితో కలిసి సిఇఒ డాక్టర్ చంద్రశేఖర్,నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవికుమార్ మహంకాళి,యూరాలజిస్ట్ డాక్టర్ సతీష్ కుమార్ లు కేక్ కటింగ్ చేశారు.ఈ నేపథ్యంలో ప్రత్యేక కిడ్నీ స్క్రీనింగ్ ప్యాకేజీ వారు ప్రారంభించారు. అనంతరం జెమ్ కేర్ సిఇఒ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడారు.ఈ కిడ్నీ స్క్రీనింగ్ ప్యాకేజీలో ఆర్ బిఎస్,సిబిపిఎస్,సియుఈ, సీరం క్రియేటినిన్, ఉదర అల్ట్రాసౌండ్, నెఫ్రాలజిస్ట్ కన్సల్టేషన్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇందులో భాగంగా ఈ చికిత్సలకు వాస్తవ ధర రూ.3,180 కాగా ఆఫర్ ధర రూ.499 లకే చికిత్స అందిస్తామని చెప్పారు. ఈ ఆఫర్ మార్చి,13 నుండి ఏప్రిల్ 13వరకు చెల్లుబాటు ఉంటుందని వారు తెలిపారు. ఈ అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డైరెక్టర్ ఆర్థో సర్జన్ డా.రవిబాబు, అత్యవసర విభాగం హెడ్ డాక్టర్ రామమోహన్ రెడ్డి,న్యూరాలజిస్ట్ డాక్టర్ నిశాంత్, సీఈఒ కామినేని హాస్పిటల్ డాక్టర్ గణేష్,ఏజిఎం డాక్టర్ కృష్ణ,డిప్యూటీ జనరల్ మేనేజర్ నదీమ్, డీజీఎం మార్కెటింగ్ రమణ పాల్గొన్నారు.

## రూ.28.50 లక్షలతో ఎస్సీ హాస్టల్ అభివృద్ధి పనులు

ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని రూ.28.50 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పంచాయతీ రాజ్ ఏఈ వెంకటయ్య తెలిపారు. అక్కడ జరుగుతున్న పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ నిధులతో ప్రహరీ గోడ పునః నిర్మాణం, మరుగు దొడ్లు, బోరింగ్, విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ఈ పనులన్నీ నాణ్యతగా చేపట్టాలని, ఇందులో ఏమాత్రం రాజీ పడొద్దని కాంట్రాక్టర్‌కు సూచించారు.

## వెబ్ డిజైనింగ్ పై అవగాహన సదస్సు



విద్యార్థులకు వెబ్ డిజైనింగ్‌లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, డే టా సైన్స్ విభాగం, ఐఐసీ ఆధ్వర్యంలో వెబ్ డిజైనింగ్, డెవలప్‌మెంట్‌పై అవగాహన సదస్సును బండి ఆత్మకూరు ఏపీ మోడల్ పాఠశాలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకుని సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించాలని తెలిపారు. వెబ్‌సైట్ రూపకల్పన, యూజర్ అనుభవంపై దృష్టి సారించి వెబ్ అప్లికేషన్ల పనితీరును ప్రోగ్రామింగ్, కోడింగ్ ద్వారా నిర్మించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో డేటా సైన్స్ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కోడింగ్‌పై అవగాహన కల్పించారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేయడం, ఫోటోస్ అప్‌లోడ్ చేయడం వంటి వాటిని విద్యార్థులచే చేయించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్‌రఫి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సాదియా ఫాతిమా, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నాగరాజులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దు



విద్యార్థులకు సూచనలిస్తున్న సిఐ ఇంతియాజ్‌భాష

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** పోటీ పరీక్షలకు సిద్దమయ్యే విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దని, ఏకాగ్రతతో పరీక్షలు వ్రాయాలని డోన్ అర్బన్ సిఐ ఇంతియాజ్‌భాష అన్నారు. గురువారం పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు హెచ్‌ఎం వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయుడు శేషశయనశర్మ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సరస్వతీ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ సివిల్ జడ్జి తంగమణి, డోన్ అర్బన్ సిఐ ఇంతియాజ్, డోన్ అర్బన్ ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష సమయంలో ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలన్నారు. ప్రస్తుత సమాజంలో ఇంటి దగ్గర సెల్‌ఫోన్ విరివిరిగా వాడటం వల్ల చదువుపై దృష్టి సారించలేకపోతున్నారన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని, మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. జీవితంలో అనేక ఒత్తిళ్ళు వస్తాయని, వాటిని తట్టుకొని నిలబడినప్పుడే సాఫల్యం అవుతుందన్నారు. విద్యార్థిగా చదువు పైన దృష్టి సారించాలని, ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా హాజరైన జడ్జి తంగమణి, సిఐ ఇంతియాజ్‌భాష, ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డిలను ఉపాధ్యాయ బృందం శాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, వెంకటరమణ, రవిశేఖర్, వెంకటలక్ష్మి, రాధ, లక్ష్మయ్య, అనంత శ్రీనివాసులు, రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మికాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్‌రెడ్డి, విజయ్‌కుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, బాబు, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భానుప్రకాశ్‌రెడ్డి, భారతి, లక్ష్మిప్రభావతి, హుస్సేన్‌భాను, శేషశయనశర్మ, మునిరాజు, ప్రసాద్‌రావు, రవీంద్రశర్మ, మహేష్, అల్లీపీరా, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలి

- మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు
- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి




వడ్లరామాపురం గ్రామ సభలో మాట్లాడుతున్న డిఎస్పీ రామాంజి నాయక్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామస్తులంతా సోదర భావంతో మెలుగుతూ ఎలాంటి సమస్యలకు, గొడవలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుకోని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని డిఎస్పీ రామాంజి నాయక్ అన్నారు. గురువారం మండలంలోని వడ్లరామాపురం గ్రామంలో ఎస్పి ఆదేశాల మేరకు డిఎస్పి రామాంజి నాయక్, సిఐ రాములు గ్రామసభను నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపరాదని, బైక్‌పై వెళ్లే టప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. మహిళలపై జరిగే నేరాలు, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి వివరించామన్నారు. సిద్దాపురం చెరువుకు నీళ్లు వచ్చాయని, రైతులంతా సమన్వయంతో అవసరమైన మేరకు తనీటిని వాడుకోవాలని, గొడవలు పడకుండా సర్దుకు పోవాలన్నారు. సైబర్ క్రైమ్ గురించి, బ్యాంకులో, ఆన్‌లైన్‌లో జరిగే మోసాల గురించి వివరిస్తు ఓటిపి అడిగితే ఎవ్వరాదన్నారు. రైతులు పొలంలో మందులు పిచికారి చే సెటప్పుడు ముఖానికి మాస్క్ ధరించాలన్నారు. కుటుంబ సమస్యలతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఏదైనా సమస్యలు ఉంటే పోలీసులను ఆశ్రయిస్తే పరిష్కారిస్తామని, అనవసరంగా ఆత్మహత్యలు చేసుకోరాదన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు సమన్వయంతో శాంతిభద్రతలకు భంగం కలగకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం | 14 మార్చి 2025

## గురుకుల విద్యార్థులకు ఏ ఇబ్బందుల్లేకుండా చూసుకోవాలి

**విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. సబ్ కలెక్టర్, వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే**


ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు అస్వస్థకు గురై ఆసుపత్రి కి చేరిన సంఘటన విషయం విధితమే. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి విజయవాడ నుంచి సంబంధితవైద్యులతో, సబ్ కలెక్టర్ లకు చరవాణి ద్వారా జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతంవిద్యార్థులు బాగున్నారని, ఎలాంటి ఇబ్బందులు లేవని, ఎండ వేడిమికికారణమనిఎమ్మెల్యేకు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ వేసవి కాలం కారణంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు జ్వరంతో ఇబ్బంది పడుతూ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు.విద్యార్థులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పటకప్పుడు తాగునీరు, ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం గురుకుల కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వైద్యులు కూడా ఎప్పటికప్పుడు అన్ని చర్యలు చేపడుతున్నారని తెలిపారు. కావున విద్యార్థులు తల్లిదండ్రులు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని సూచించారు.

### పంచాయతీ కార్యదర్శుల పై పని భారం తగ్గించాలి.. పంచాయతీ కార్యదర్శులు


ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పిస్తున్న పంచాయితీ కార్యదర్శులు

**మిడుతూరు,మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ గురువారంమండల పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ దశరథ రామయ్యకికార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రస్తుతం 13 రకాల సర్వే చేస్తున్నట్లు తెలిపారు సర్వేతోపాటు ఇంటి పన్ను కుళాయి పన్నులు వసూలు చేయటంలో కార్యదర్శులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇంకా 26 రకాల పనులు చేయాలని ఒత్తిడి చేయటం వలన విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు మానసికంగా శారీరకంగా అలసిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పని ఒత్తిడి తగ్గించాలని కోరారు. ఈ యొక్క పనుల వల్ల గ్రామంలో అభివృద్ధి కుంటుపడుతుందని పంచాయతీ కార్యదర్శి అన్నారు పని ఒత్తిడి తగ్గించాలని ఎంపీడీవో తో పాటు ఈ ఓర్ డి సంజన్న సీనియర్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పంచాయతీ కార్యదర్శులు గోవింద్, కళ్యాణ్ సింగ్, అనురాధ, కేశవతి వినోద్ తదితరగ్రామాలమండల కార్యదర్శులు పాల్గొన్నారు.
ఫొటో గోనెగండ్ల 8. గోనెగండ్ల సీఐ గా బాధ్యతలు స్వీకరిస్తున్న విజయభాస్కర్

## గోనెగండ్ల సీఐగా విజయభాస్కర్



**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల సీఐగా విజయభాస్కర్ గరువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐ గా పనిచేస్తున్న గంగాధర్ కర్నూలు వీఆర్ కు బదిలీ పై వెళ్లారు. నంద్యాల వీఆర్ ఉన్న సీఐ విజయభాస్కర్ బదిలీ పై గోనెగండ్లకు వచ్చారు. ఈ సందర్భం గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయభాస్కర్ మాట్లాడుతూ మండలంలో ఎవరైన శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్రమ ఇసుక, మద్యం. గుట్కా, మట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షిం చేది లేదన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించండి


వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతి పరధిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నంద్యాల పార్లమెంటరి బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు యాదవ్, టిఎన్‌టియుసి రాష రాష్ట్ర కార్యదర కార్యదర్శి గుత్తి నరసింహులు కోరారు. గురువారం చాగలమర్రి గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూచాగలమర్రి గ్రామంలో రోడ్లు, మరుగు కాలువల పరిశుభ్రత, విద్యుత్ వీధి దీపాలు, ఎండా కాలంలొ మంచినీటి కొరత తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని అన్నారు. అనంతరం ఈఓపిఆర్‌డి,ఇన్‌చార్జ్ ఈఓ తాహీర్‌హుసేన్ కు వినతి పత్రం అందజేసారు కార్యక్రమంలో టిడిపి నాయకులు టైలర్ భాష, కసినేని ఓబులేసు, వెంకటయ్య, బషీర్, అబ్దుల్లా, నారాయణ, రమణ, ఖాద్రి, చంద్రబాబు, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారుల హక్కులపై ప్రజలకు అవగాహన తప్పనిసరి

**డోన్ అర్బన్ సిఐ ఇంతియాజ్‌బాష**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** ప్రస్తుత సమాజంలో వినియోగదారులు తీసుకునే ప్రతి వస్తువుపై అవగాహన ఉండాలని, ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కులను తెలుసుకోవాలని డోన్ అర్బన్ సిఐ ఇంతియాజ్‌భాష అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం డోన్ అర్బన్ సిఐ ఇంతియాజ్‌భాష, అర్బన్ ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డిలు సంయుక్త ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణపై ముద్రించిన కరపత్రాలను విడుదల చేసినట్లు వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ.నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు విజయభాస్కర్, శివలు పాల్గొన్నారు.

## చరిత్ర పుటలో నిలిచిన నాయకుడు బొగ్గుల దస్తగిరి

**-మండలంలో ఘనంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి జన్మదిన వేడుకలు**
**-అయన పుట్టుకకు టీడీపీ గెలుపుకు పెనవేసుకున్న అవినభావ సంబంధం**


కేక్ కట్ చేస్తున్న సి.బెళగల్ మండల టీడీపీ నాయకులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి 40వ జన్మదిన వేడుకలు టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా మండల టీడీపీ నాయకులు ఎన్టీఆర్ పార్కులో సమావేశామై కేక్ కటింగ్ చేసి స్వీట్స్‌పంచారు.అనంతరం మండల టీడీపీనాయకులు ధనుంజయ్ మాట్లాడుతూ కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఒక చరిత్ర పుటలో నిలిచిన నాయకుడని కొనియాడారు. అయన మరెన్నో జన్మ దిన వేడుకలు జరుపుకోవాలని అన్నారు.1985లో టీడీపీ విజయం సాధించడం అదే సంవత్సరంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి జన్మించడం పెరిగి పెద్దవాడై విద్యాభ్యాసం పొంది ఒక్క సాధారణ మధ్య తరగతి దళిత బీద కుటుంబంలో జన్మిచిన వ్యక్తి 39 సంవత్సరాలలో కోడుమూరు టీడీపీ ఎమ్మెల్యేగా గెలవడం ఒక్క చరిత్ర అని అయన మరెన్నో జన్మదిన వేడుకలు ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని, నియోజకవర్గ ప్రజల మనసులలో సుస్థిరస్థానం సంపాదించాలని మండల టీడీపీ సినియర్ నాయకుడు బాలాజీ వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ ఈరన్న గౌడ్, ధనుంజయ్, భీమన్న, మైనారిటీ నాయకుడు దూద్వలి,స్కూల్ చైర్మన్ గోవింద్, మీసేవ రామకృష్ణ తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇన్నర్ వీల్ అధ్యక్షురాలికి ఘన సన్మానం

**మహిళలకు ప్రోత్సాహం ఇవ్వాలి**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఉషారాణిని వివేకానంద ఆశ్రమం ,ఆళ్లగడ్డ పట్టణంలోని కాళికామాత ఆలయ మహిళా కమిటీ సభ్యులు వేరు వేరు చోట్ల ఘనంగా సన్మానించారు. పట్టణానికి చెందిన ఉషారాణి ఇన్నర్ విల్ క్లబ్ ద్వారా చేసిన, చేస్తున్న సామాజిక సేవను గుర్తించి ఘనంగా సన్మానించారు. మార్చ్ 7వ తేదీ పోరుమామిళ్ల సగిలేరు వద్ద వివేకానంద ఆశ్రమ సభ్యులు ఉషారాణిని ఘనంగా సన్మానించడంతోపాటు మహిళా ధాత్రి అవార్డుతో సత్కరించారు. సేవా రంగంలో గుర్తింపు పొందిన మహిళలకు ఈ అవార్డు ఇస్తున్నట్లు అందులో భాగంగా ఉషారాణి చేస్తున్న సేవలను అందిస్తోంది గుర్తించి ఈ అవార్డు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. అలాగే పట్టణానికి చెందిన కాళికామాత ఆలయ మహిళా కమిటీ సభ్యులు మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళలను సన్మానించారు. ఇందులో భాగంగా ఇన్నర్ క్లబ్ ద్వారా ఉషారాణి చేస్తున్న సేవలను గుర్తించి సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఉషారాణి మాట్లాడుతూ సేవా రంగంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సన్మానాలు అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. మహిళలకు ప్రోత్సాహం సహకారం అందిస్తే అన్ని రంగాలలో విజయం సాధిస్తారని ఆమె పేర్కొన్నారు.

## దివ్యాంగురాలికి 'మల్లెల గ్రూప్స్' చేయూత

**యువతి పండ్ల వ్యాపారం కోసం**
**రూ. 10 వేలు ఆర్థిక సాయం**


రూ.10వేలు సాయం అందిస్తున్న మల్లెల జీవన్ సుశీల్ తదితరులు

**ఎమ్మిగనూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఒకపక్క అనారోగ్యంపాలైన తల్లిదండ్రులు. మరో పక్క కుటుంబపోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న దివ్యాంగురాలైన ఓ యువతికి 'మల్లెల గ్రూప్స్' చేయూతనిచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఎం. శ్యామల అనే దివ్యాంగురాలు ఎమ్మిగనూరు పట్టణం కలుగట్ల రోడ్డు, ఎస్సీ కాలనీలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఈమె కుటుంబ పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. దీన్ని గమనించిన ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి, మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు తనయుడైన మల్లెల జీవన్ సుశీల్ ఆ యువతి సమస్యను తీర్చి మరోమారు తమ సహృదయతను చాటుకున్నారు. శ్యామల పండ్ల వ్యాపారం నిర్వహణ కోసం ఆర్థిక సాయం చేశారు. గురువారం టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్నతో కలిసి మల్లెల జీవన్ సుశీల్ ఆమెకు రూ. 10 వేలను అందజేశారు. మానవీయంగా స్పందించి చేయూతనందించిన 'మల్లెల గ్రూప్స్' వారికి శ్యామల కటుంబ సభ్యులుకృతజ్ఞతలుతెలిపారు.మల్లెల గ్రూప్స్ సభ్యులు యు.కె. బాలు, మహేష్, యు.కె. గంగాధర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎగువ అహోబిలంలో అంగరంగ వైభవంగా రథోత్సవం

(మొదటిపేజి తరువాయి..)



సాంప్రదాయం ప్రకారం ఊరేగింపుగా వచ్చి మామిడి తోరణాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించిన రథ మండవములో స్వామివారిని, అమ్మవార్లను ఆసీనులను చేశారు. మొదటి పూజ అనంతరం రథానికి కూస్మాండ బలి ఇచ్చి వేలాది మంది భక్తుల గోవింద నామ స్మరణల మధ్య రథోత్సవం ఆలయ మాడా వీధుల గుండా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు కళ్యాణం జరిగిన రోజున దర్శించుకోలేని భక్తుల కోసం, లోక సంక్షేమం కోసం రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డి.ఎస్.పి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**శ్రీ రంగారావు గోష్టి సభ్యుల సహకారంతో 1000 లీటర్ల మజ్జిగ వితరణ :** ఎగువ అహోబిలంలో శ్రీ రంగారావు గోష్టి సభ్యుల సహకారంతో బ్రహ్మోత్సవాల్లో విచ్చేసిన భక్తులకు 1000 లీటర్ల మజ్జిగను భక్తులకు అందించారు.ఈకార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏ డి ఈ దొడ్ల రవి కాంత్ చౌదరి ఉప్పల ప్రసాదు, మల్లె వీరచంద్ర , శేషు నాయక్ ,ఎలక్ట్రిక ల్ సిబ్బంది పాల్గొన్నారు.



**దిగువ అహోబిలం లో :** దిగువ అహోబిలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగం గా గురువారం ఉదయం అహోబిలం46వ పీఠాధిపతి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు, అర్చక బృందం ఉత్సవ మూర్తి ప్రహ్లాద వరద స్వామికి కాలింగ నర్తన ఉత్సవ అలంకారం చేశారు. అలాగే శ్రీదేవి భూదేవి అమ్మవార్లను కూడా ప్రత్యేకంగా అలంకరించారు.పూజలు నిర్వహించినఅనంత రం.స్వామిఅమ్మవార్లను ఆలయమాడ విధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో భాగంగా మఠానికి చేరుకున్న స్వామిఅమ్మవార్లను పీఠాధిపతిస్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను పూజా మందిరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గంగాలలోని నీళ్లలో కూర్చుండబెట్టి తోటి తిరుమంజనం కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఉత్సవమూ ర్తి ప్రహ్లాద వరదస్వామి అశ్వావాహనం పై భక్తులకు దర్శనం ఇచ్చా రు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలు అహోబిలం మఠం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మనియార్ / అడ్మినిస్ట్రేటివ్ సుదర్శన్ ల ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి.

# ఘనంగా శ్రీదస్తగిరిస్వామి ఉరుసు

**వైఎస్సార్సిపి నేత ఉదారత..అన్నదాన కార్యక్రమం ఏర్పాటు..**


అన్నదాన కార్యక్రమం చేస్తున్న ముల్లా షబ్బీర్ చక్రం సంస్థల అధినేత


మాట్లాడుతున్న ఆళ్లగడ్డ రూరల్ సిఐ మురళీధర్ రెడ్డి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దవంగలి గ్రామంలో వెలసిన శ్రీహజ్రత్ దస్తగిరిస్వామి ఉరుసు మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోని వారి మొక్కులను తీర్చుకున్నారు. బుధవారం గంధం సందర్భంగా అర్ధరాత్రి కమిటి పెద్దలు ముల్లా రబ్బాని ఇంటి నుండి గంధం సాంప్రదాయ మేళతాళాలతో, ఫక్కిర్ల మేళాతో గ్రామంలోని ప్రధాన విధుల గుండా ఉరేగింపు నిర్వహించి, స్వామివారికి సమర్పించారు. అదే విధంగా ఉరుసు సందర్భంగా స్వామి వారి దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తులకు చాగలమర్రి గ్రామానికి చెందిన దాత వైఎస్సార్సిపి నేత ప్రముఖ వ్యాపారవేత్త చక్రం సంస్థల యజమాని యజమాని ముల్లా షబ్బీర్ అహ్మద్ 3 రోజుల పాటు అన్నదాన కార్యక్రమానికి బియ్యం, సరుకులు విరాళంగా అందజేసి తమ ధాతృత్వాన్ని చాటుకున్నారు. ఆయనకు అన్నదాన నిర్వాహకులు దుశ్శాలువా, పూలమాలతో సాన్మానించారు. అనంతరం తమ మొక్కుబడులు తీరిన భక్తులు స్వామి వారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు. మొక్కులలో భాగంగా భక్తులు తమకు కలిగిని సంతానం బరువుతో సమానంగా లడ్డూను తూంచి మొక్కును తీర్చుకున్నారు. అలాగే మరికొంత మంది భక్తులు వెండి కానకలు, నగదును సమర్పించుకున్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన శ్రీదస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం శుక్రవారం జియారత్ వేడుకలతో ముగియనుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోదు ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి పర్యవేక్షణలో చాంద్ బాషా ఇంచార్జ్ చేస్తాయా హరిప్రసాద్, రమణయ్య వెంకటేశ్వర్లు,మహ్మద్ రఫీ రఫీ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# నాటు సారా అమ్మడం తయారు చేయడం నేరం

**-నాటు సారా అమ్ముతున్న నలుగురిపై బైండ్ ఎవరికి కేసు నమోదు**



**బనగానపల్లె ,మేజర్ న్యూస్ :** బనగానపల్లె ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటు సారా అమ్మిన తయారు చేసిన అక్రమంగా తరలించిన చట్ట రీత్యా నేరమని ఎక్సైజ్ సీఐ వర్ధనా దేవి ఎస్సై కమలాకర్ పేర్కొన్నారు. గురువారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అవుకు మండలం కొండనాయుని పల్లె, పిక్కర్లపల్లి తాండ, ఇస్రా నాయక్ తాండాలలో ఎక్సైజ్ జిల్లా అధికారి ఎస్ రవి కుమార్,వి రాముడు ఆదేశాల మేరకు బనగానపల్లె ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామ ప్రజలతో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంతమైన జీవితం కొనసాగించాలని, ప్రశాంతతకు ఆటంకం కలిగించే నాటు సారా తయారు చేయడం కానీ తరలించడం కానీ జరుగుతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. అలాగే అక్రమంగా నాటు సారా అమ్ముతున్న వారిని నలుగురిని అదుపులోకి తీసుకొని వారిపై బైండర్ కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ వర్ధనా దేవి ఎస్ఐ కమలాకర్తెలిపారు. నాటుసారా సేవించడం వల్ల ఆరోగ్యాలు పాడు కావడమే కాకుండా గొడవలు లాంటివి గ్రామాలలో సృష్టించడం జరుగుతుందని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని వారు చెప్పారు. జీవనోపాధిగా ఇతర పనులు చేసుకుని ప్రశాంతమైన జీవితం కొనసాగించాలన్నారు. నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా నాటుసార్ రాను పూర్తిగా నియంత్రించడం జరుగుతుందన్నారు. నాటుసారాకు ఉపయోగపడే ముడి సరుకు బెల్లాన్ని బనగానపల్లె ఎక్సైజ్ పరిధిలోని పూర్తిగా అమ్మకాన్ని నిలిపివేయడంతో నాటుసారా తయారీ కూడా కావడంలేదని మండల ప్రజలు విన్నవించారు.

# ఒంగోలు వృషబాల పోటీలకు ప్రసిద్ధి కొణిదెల.. గిత్త జయసూర్య

**-: కొణిదెలలో ముగిసిన బండలాగు పోటీలు**
**-: బండలాగు పోటీలను ప్రారంభించిన గిత్త**
**-: ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు**

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** నియోజవర్గంలో ఒంగోలు జాతి వృషభరాజుల బండలాగ పోటీలకు ప్రసిద్ధి గాంచినది కొణిదెల, తర్తూరు ,మిడతూర్ తిరుణాల లని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు . గురువారం మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి పారువేట సందర్భంగా రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం బండలాగు పోటీలు మూడవ రోజు ముగిశాయి.. ఈ పోటీలలో 11 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. ఈ పోటీలను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆలయ కమిటీ ధర్మకర్త ఎస్ .కిరణ్ కుమార్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ముందుగా ఎద్దుల జతలు యజమానులు లకు శాలువా కప్పి సన్మానించారు. మొదటి బహుమతి ధర్మవరం సుబ్బారెడ్డి ,డోన్ ,నంద్యాల 1,00,116 , ద్వితీయ బహుమతి ఎస్ బి ఆర్ బుల్స్ షేక్ మహమ్మద్ షరీఫ్ నారాయణపురం, అనంతపురం జిల్లా 70,000 వేలు, తృతీయ బహుమతి దర్పల గురువి రెడ్డి కంబైన్డ్ జత ప్రొద్దుటూరు, అనంతపురం 40,000 నాలుగో బహుమతి బీరం బుల్స్, బీరం సుబ్రహ్మణ్యం రెడ్డి ,పాణ్యం, నంద్యాల



30,000 వేలు ఐదవ బహుమతి జిఎన్ఆర్ బుల్స్ జిల్లెల, గోస్పాడు, నంద్యాల జిల్లా 15,000 వేలు ఆరవ బహుమతి శ్రీరాముల యాదవ్ పిఆర్ పల్లి ,నంద్యాల 15,000 వేల రూపాయలు ఎద్దుల జతలకు నగదు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ కొంగర నవీన్ , ఆలయ కమిటీ ధర్మకర్త ఎస్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు శాలువ కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎస్.కిరణ్ కుమార్ రైతు సంఘం నాయకులు పోలీస్ రంగస్వామి, బెస్తరాజు, సిద్దయ్య, చాపల మహేష్, కొంగర దావీదు, గనేటి రాజు ,కొంగర అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం వద్దు

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండలం,ఎర్ర గూడూరూ గ్రామంలో నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ ను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఎర్రగూడురు గ్రామంలో అండర్ పాస్ నిర్మాణం వద్దని రెండు రోజుల నుండి ఎర్ర గూడూరు గ్రామస్థులు ఆందోళన చేస్తుడటం తో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ పద్మ గ్రామానికి చేరుకొని గ్రామస్తులకు ఆందోళన విరమించాలని చెప్పారు. అయితేనేషనల్ హైవే సేఫ్టీ కమిటీ సూచనలను పక్కనపెట్టి గ్రామంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి ముగ్గు చూపడం ఎంతవరకు సబబని (పిడి )ప్రాజెక్టు డైరెక్టర్ పద్మ ను గ్రామస్తులు ప్రశ్నించారు. అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం జరిగితే తమకు ఇబ్బంది అవుతుందని గ్రామ అభివృద్ధిని అడ్డుకోవద్దని పలుమార్లు విన్నవించిన మళ్లీ అండర్ పాస్ నిర్మాణం చేపడ తామని నేషనల్ హైవే అధికారులు ముందుకు రావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా నేషనల్ హైవే పిడి పద్మజ తమకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు కలగజేసుకొని సమస్యపరిష్కారానికి మార్గం చూపాలనిగ్రామస్తులు కోరుతున్నారు.



## గడివేముల మండల పంచాయతీ కార్యదర్శుల ఆందోళన


**పని ఒత్తిడి తగ్గించాలని ఎంపీడీవోకు వినతి**



**గడివేముల మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లాలో గడివేముల మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని, దీనిని తగ్గించాలని కోరుతూ ఎంపీడీవో యన్. సి యెచ్ వాసుదేవ గుప్తాకు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వివిధ రకాల సచివాలయ సర్వేలు, పంచాయతీకి సంబంధించిన అనేక పనుల కారణంగా తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నామని, పంచాయతీ పనులు గ్రామ పంచాయతీ పనులను నిర్వర్తించడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రజలకు సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పని ఒత్తిడిని తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కార్యదర్శులు కోరారు. గడివేముల మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కారు బోల్తా - నలుగురికీ గాయాలు

**-తృటిలో తప్పిన ప్రమాదం**





భవనాసిలో బోల్తాపడిన కారు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని నగళ్ళపాడు గ్రామం వద్ద 40 వ జాతీయ రహదారి పై కారు బోల్తా పడి నలుగురు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం తెల్లవారుఝామున చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే బనగానపల్లెకు చెందిన వారు తిరుపతికి దైవదర్శనానికి వెళ్ళి తిరిగి బనగనపల్లెకు వెలుతుండగా నగళ్ళపాడు గ్రామ సమీపంలో జాతీయ రహదారి పై కారుఅదుపు తప్పి భవనాసిలోకి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో రాజారెడ్డి,హర్షకు తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని టోల్ప్లాజా అంబులెన్స్లో ఆళ్ళగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# ఉద్యోగి సేవలు ప్రజలకు చిరకాలం గుర్తుంటాయి

**సీఐ గంగాధర్ ను సన్మానిస్తున్న డీఎస్పీ ఉపేంద్ర బాబు, సీఐ విజయ భాస్కర్**



**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** ఉద్యోగి ప్రజలకు చేసిన సేవలే ప్రజల మనుసుల్లో చిరకాలం గుర్తుంటాయని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు అన్నారు. గోనెగండ్ల మండలం సీఐగా పనిచేస్తున్న గంగాధర్ కర్నూలుకు బదిలీపై వెలుతున్న సందర్భంగా గురువారం సాయంత్రం గోనెగండ్ల పోలీస్ స్టేషన్ నందు డీఎస్పీ, పోలీసులు, మండల ప్రజలు శాలువాతో సన్మానించి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఉపేంద్ర బాబు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉం దేందుకు గాను సీఐ గంగాధర్ ఎంతో కృషి చేశారన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదు దారులతో కలిసిమెలిసి సమస్యలను పరిష్కరించేవారని కొనియాడారు. ఈ విధంగా సీఐ మండలంలో చేసిన సేవలకు ప్రజల మనసులో నిలిపోయారని పేర్కొన్నారు. ఈ విధంగా ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన మరిన్ని ఉన్నత స్థానాలకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో నూతన సీఐ విజయభాస్కర్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసులు శ్రీనివాసులు, బ్రహ్మయ్య, లక్ష్మికాంత్, రమేష్, కుమార్, మద్దిలేటి, మండల ప్రజలు పాల్గొన్నారు.

## శానిటేషన్ కార్మికులకు గౌరవ వేతనం చెల్లించిన బీసీ ఇందిరమ్మ


గౌరవ వేతనం అందిస్తున్న బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లె ,మేజర్ న్యూస్ :** బనగానపల్లె మండలం, చెరువు పల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్స్ ముగ్గురికి కి గత జనవరిలో 7 నెలల గౌరవ వేతనం అందించారు. ఈ రోజు వారికి మిగిలిన 3 నెలల గౌరవ వేతనాన్ని శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి చేతుల మీదు గా అందజేశారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ఈ ప్రభుత్వం సకాలంలో గౌరవ వేతనాన్ని అందిస్తుండటంతో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కి మరియు వారి సతీమణి బిసియేంద్రమ్మకు, శానిటేషన్ వర్కర్స్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**పాములపాడు మేజర్ న్యూస్ :**



పాములపాడు మండలం పరిధిలోని మద్దూరు మజార గ్రామమైన కృష్ణానగర్ లో కా మేశ్వరరావు అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన అభిమాన మేరకు కోత మిషన్ పనికి వెళున్న కామేశ్వరరావు పని వస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందాడు స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదానికి కారణాలు సేకరిస్తున్నారు.

# కంపమళ్ళలో మాజీ సర్పంచ్‌పై దాడి

## – హత్యాయత్నం కేసు నమోదు



చికిత్స పొందుతున్న లోకేష్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని కంపమళ్ళ గ్రామంలో బుధవారం రాత్రి 10.30 గంటల సమయంలో వైసీపీ నాయకుడు లోకేష్‌రెడ్డి కుటుంబంపై దాడి జరిగిన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కంపమళ్ళ గ్రామానికి చెందిన లోకేష్‌రెడ్డి వైసీపీ నాయకుడిగా కొనసాగుతుండగా అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చిన్న సుబ్బారెడ్డి, అతని అనుచరులు రాజకీయ కక్షలతో లోకేష్‌రెడ్డి ఇంటిపై రాడ్లతో, కట్టెలతో దాడి చేసినట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ దాడిలో లోకేష్‌రెడ్డి తలపై తీవ్ర రక్తగాయాలు కావడంతో నంద్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అలాగే తండ్రి వెంకటరామిరెడ్డి, తమ్ముడు వెంకటేశ్‌రెడ్డిపై కూడా దాడి జరగడంతో వీరిని కూడా నంద్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేయించారు. గత కొంత కాలంగా వీరి మధ్య రాజకీయ కక్షలు ఉండటం వలననే ఈ దాడి జరిగిందని, వెంకటేశ్ రెడ్డి ఫిర్యాదు మేరకు సూర చిన్న సుబ్బారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, రవి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రామిరెడ్డిగారి వెంకటేశ్వరరెడ్డి, సూర వెంకట సుబ్బారెడ్డి, సుభాన్, సురేష్, కృష్ణమోహన్‌లతో పాటు మరికొంత మందిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసును పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామంలో వైసీపీ నాయకుడిపై దాడులు జరగడంతో బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బాధితులను నంద్యాల ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ నాయకులపై దాడులు జరగడం చాలా విచారించదగ్గ విషయమని, దాడులు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. దాడి చేసిన వారిపై హత్యాయత్నం చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. సంఘటన స్థలాన్ని కోవెలకుంట్ల సీఐ హనుమంతునాయక్, ఎస్ఐ మల్లికార్జునరెడ్డిలు గ్రామాన్ని సందర్శించి ప్రత్యేక పోలీస్ పికెట్‌ను ఏర్పాటు చేశారు. గ్రామంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ తెలిపారు.



గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు దృశ్యం

# ఇంటింటికి తిరిగి అదనపు ఆర్థిక సాయం తెలుపండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈనెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ప్రతి లబ్ధిదారుని ఇంటింటికి వెళ్లి అదనపు ఆర్థిక సాయం గురించి తెలుపాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ ఆమ్మెటీ సెక్రటరీలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ సర్వే సిబ్బంది సంబంధిత లాగిన్‌లో వివరాలు పొందుపరిచి లబ్ధిదారులతో జియో టాగింగ్ చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0గ్రామీణ, పట్టణ గృహ నిర్మాణాల కింద 21,711 గృహాలు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు గతంలో ఒక యూనిట్‌కు రూ.1.80లక్షలు వచ్చిందన్నారు. వీటికి అదనంగా ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75వేలు, పివిటీజీలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి గృహాలు నిర్మించుకునే 21,910మంది లబ్ధిదారులకు 114.24కోట్లు అదనపు సాయం అందుతుందన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి 7069 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యంలో భాగంగా ప్రతి రోజు పత్తి మండలంలో మూడు గృహాలు చొప్పున లక్ష్యాన్ని నిర్ధేశించుకుని ఆ మేర పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పీఎం జన్మన్ కింద ఆత్మకూరు, ఆళ్ళగడ్డ, నందికొట్కూరు, పాణ్యంలోని చెంచుగూడెంలలో 527 గృహాలు నిర్మించాల్సి ఉందని అందుకు యూనిట్ విలువ రూ.2.29లక్షలు అదనంగా మరో లక్ష అదనపు సాయం అందుతుందని కలెక్టర్ తెలిపారు.



కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

## పెండింగ్‌లో ఉన్న పెనాల్టీ కేసులను పరిష్కరించండి




**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టం 2005కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పెనాల్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకునే అంశంపై జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ అన్ని శాఖల జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ అన్ని శాఖల జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో సమాచార హక్కు చట్టం 2005పై డీఆర్వో జిలీల్లా అధికారులకు అవగాహ కల్పించారు. ఈకార్యక్ర మంలో కలెక్టరేట్ ఏఓ రవికుమార్, సి-సెక్షన్ సూపరింటెండెంట్ శుభకర్ వివిధ శాఖల అధికారులు పాల్గొనారు. ఈసందర్భంగా రామునాయక్ మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలో 4(1)బి రిజిస్టర్‌తో పాటు రిజిస్టర్ 1,2 తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులను 30రోజుల లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడువు లోపు సమాచారం ఇస్తుంటే పేజికి రూ.2లు చొప్పున వసూలు చేయాలని, ఒకవేళ గడువు దాటితే దరఖాస్తుదారుడికి ఉచితంగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్న విషయాన్ని అధికారులు గుర్తు ఉంచుకోవాలన్నారు. ఒకవేళ మీకు సంబంధం లేని విషయం అయితే సెక్షన్ 6(3) కింద సదరు అంశం మాకు సంబంధం లేదని 5రోజులలోపు తిరిగి పంపేలా చూడాలన్నారు. అదే విధంగా సెక్షన్ 2(సి) కింద ప్రజా ప్రయోజనాలకు సంబంధించి ఏవైనా దరఖాస్తులు అడిగినప్పుడు సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదని తదితర సెక్షన్లపై డీఆర్వో అవ గాహన కల్పించారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పిఐఓ పేరు, ఫోన్ నెంబరుతో పాటు అప్పిలేట్ అధికారి పేరు, ఫోన్ నెంబరు కూడా అందరికీ కనబడేలా డిస్‌ప్లే చేయాలన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచండి : డిఎల్‌పిఓ నూర్జాహాన్



**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** గ్రామంలో ప్రతి వీధులోని ప్రజల ద్వార పోడి చెత్తా,తడి చెత్తాను సేకరించి చెత్తా సేకరణ కేంద్రానికి తరలించాలని,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని డిఎల్‌పిఓ నూర్జాహాన్ గ్రామ పంచాయితీ సిబ్బందికి తెలియజేశారు.కడ్లేమాగి రస్తాకు వెళ్లే మార్గంలో ఉన్న చెత్తా సేకరణ కేంద్రం వద్ద గురవారం పంచాయితీరాజ్,గ్రామీణా అభివృద్ధి శాఖా ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం జరగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన డిఎల్‌పిఓ మాట్లాడుతు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సిబ్బంది బాధ్యతగా విధులను నిర్వహించాలన్నారు.సేకరణ కేంద్రంలో నిల్వ ఉంచిన చెత్తా ద్వార కృతిమ ఎరువుగా తయారు చేసి రైతుల పంటపోలాలుకు అందించాలన్నారు.ఈ సందర్భంగా సిబ్బందికి డిఎల్‌పిఓతో పాటు ఈఓపిఆర్డీ చక్రవర్తి,గ్రామ కార్యదర్శి రాజశేఖర్ పరికరాలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి మండలం నుండి కాకుండా హాలహర్వి మండల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. వచ్చిన ఆధికారులకు, సబ్బందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,గ్రామ కార్యదర్శులు,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నైతిక బాధ్యతగా రాజీనామా చేయాలి

కాశిరెడ్డి నాయన ఆశ్రమం కుల్చివేత పట్ల భూమా కిషోర్ రెడ్డి అసహనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దేవాలయాల మీద దాడులు పెరిగిపోతున్నాయ భూమా కిషోర్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కడప జిల్లాలోని కాశినాయన ఆశ్రమంలో అక్రమ కట్టడాలు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు కూల్చి వేయడం జరిగింద న్నారు. 20 సంవత్సరాలకు పైగా కాశిరెడ్డి నాయన ఆశ్రమాల ద్వారా అన్నదాన వితరణ జరుగుతుందన్నారు. కాశిరెడ్డి నాయన ఆశ్రమాల్లో స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి అన్నదాన వితరణ చేయడం జరుగుతుందన్నారు. అలాంటి క్షేత్రాన్ని అక్రమ కట్టడాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి కూల్చి వేయడం జరిగింది . సనాతన ధర్మ పరిరక్షకుడనని, హిందూ పరి రక్షణ కోసం ఎన్నో చట్టాలు తేవాలని మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవ న్ కళ్యాణ్ పరిధిలో నే అటవీ శాఖఉందని ఆ శాఖ పరిధిలోని కూల్చి వేయడం జరిగిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో కట్టడాల కూల్చివేత పై ప్రభుత్వం తరఫున క్షమాపణ చెప్పారని ఆశ్రమాన్ని తిరిగి నిర్మిస్తామని చెప్పడం జరిగిందన్నారు. దేవాలయాలను పరిరక్షిస్తామని చెప్పి వాటికే శ ట గోపం పెడితే ఎలా అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమత్రి పవన్ కళ్యాణ్ కు తన శాఖల మీదే పట్టు లేకుంటే ఎలా అని కట్టడాల కూల్చివేత ఘటనకు ఆయన నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పదిలో మంచి ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు అట్ట, పెన్నులు అందజేస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి పాఠశాలలకు మంచి గుర్తింపును తీసుకు రావాలని తెలుగుదేశం పార్టీ నాయకురాలు శశికళ కొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలంలోని గాజులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే అట్టలు, పెన్నులు, కంబాక్స్‌లు అందజేశారు. పరీక్షలలో బాగా వ్రాసి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమణమ్మ, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పాములేటి, తదితరులు పాల్గొన్నారు.

## నూనెపల్లె రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయండి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నూనెపల్లె అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు అన్నారు. ప్రజలు అండర్ పాస్ లేకపోవడంతో కంచె దాడుకొని అవతలకు వెళ్తూ ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. స్థానిక మంత్రి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్యయాత్ర సీపీఎం కార్యాలయం నుంచి ఏకలవ్యనగర్, హరిజనపేట, నివర్తినగర్, కొలిమిపేటలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు నరసింహులు, సీనియర్ నాయకుడు తొటమద్దులు మాట్లాడుతూ కార్మికులను ప్రభుత్వం ఆదుకొని ఉపాధి పని ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే పట్టణంలో డ్రైనేజీలు శుభ్రం చేయక దోమలు విళయతాండవం చేస్తున్నాయని అన్నారు. దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపించారు. ఏ ప్రజాప్రతినిధి కన్నెత్తి చూడటంలేదని, ఎన్నికల సమయంలో గుర్తు వస్తామని ప్రజలు అంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రూ.1500 ఇస్తామన్న హామీ, ఉచిత బస్సు ప్రయాణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.